www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 3 నవంబర్ 2024

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి దేవరపల్లి టౌన్ ఫీడర్ నూతన ఫీడర్ వర్క్ నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు, అసిస్టెంట్ ఇంజనీర్ సి హెచ్.వెంకట్రావు తెలిపారు. 33కెవి/11కెవి పల్లంట్ల సబ్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌కో లైన్స్ వర్క్ నిమిత్తం 11 కెవి లక్ష్మీపురంలో 08.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ 04.00 గంటల నుండి 08.00 గంటల వరకు, 01.00 గంటల నుండి 06.00 గంటల వరకు సరఫరా చేస్తామని తెలిపారు. పైన తెలిపిన గ్రామాల పరిధిలో విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా వారు కోరారు.

అన్నదాతకు పన్నుపోటు

- పురుగు మందులు, ఎరువులపైనా వడ్డన
- ఏడాదికి రూ.90 కోట్ల మేర భారం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో రబీ, ఖరీఫ్ సీజన్‌లలో సుమారు 10 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు జరుగుతోంది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 50 శాతానికిపైగా ఉపాధి పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి ప్రధాన రంగంపై జిఎస్‌టి బాదుడు గోరుచుట్టుపై రోకలి పోటులా మారుతోంది. ఏటా రూ.90 కోట్ల మేరకు భారం పడుతోందని అంచనా. వరి సాగుకు పెట్టుబడి ఖర్చులు ఏటికేడు పెరిగిపోతుండగా అందుకు అనుగుణంగా దిగుబడుల ధరలు లబించని దుస్థితి నెలకొంది. దీంతో అన్నదాతలు ప్రతి సీజన్‌లోనూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆత్మస్థయిర్యం కోల్పోయి, కొందరు ఆత్మహత్యల బాట పడుతుండగా, మరికొందరు సాగుకు దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు పన్నుల పేరుతో ఎడాపెడా బాదేస్తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, పురుగు మందులపై విధిస్తున్న జిఎస్‌టి (వస్తు సేవల పన్ను) కర్షకులను కుంగదీస్తోంది. జిల్లాలో 80 శాతం చిన్న, సన్నకారు రైతాంగమే కావడంతో వారు ఈ అదనపు భారం మోయలేక అల్లాడిపోతున్నారు.

2017 నుంచి అమలు

కేంద్రప్రభుత్వం 2017 నుంచి జిఎస్‌టిని అమల్లోకి తెచ్చింది. అప్పటి నుంచి క్రిమిసంహారక మందులపై 18 శాతం యంత్ర పరికరాలపై 12 నుంచి 18 శాతం జిఎస్‌టి వసూలు చేస్తోంది. ఎరువులపై పన్నును 5 శాతానికి పరిమితం చేసి, విత్తనాలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. మందులు, యంత్ర పరికరాలపై విధిస్తున్న పన్ను శాతం కంటే పెట్టుబడి ఖర్చులు పెరిగి పోతున్నాయని అన్నదాతలు అవేదన చెందుతున్నారు. ఇలా ప్రతిదానిపై జిఎస్‌టి అంటుండటంతో రైతులకు వ్యవసాయం భారంగా మారుతోంది. పురుగు ముందుల లావాదేవీలు రూ. 100 నుంచి. రూ.150 కోట్ల వరకూ జరుగుతుంటాయి. వ్యవసాయ ఉపకరణాలను ఏడాదికి రూ.110 కోట్ల వరకూ కొనుగోలు చేస్తుంటారు. వీటిపై కేంద్రం ఆధిక శాతం జిఎస్‌టి విధించడం వల్ల ఏడానికి జిల్లాలోని రైతులకు రూ.50 కోట్లు మేర భారం పడుతోంది.



ఎరువులు, పురుగు మందులు తప్పనిసరి

రెండు దశాబ్దాల క్రితం రుతువులు కాలానుగుణంగా నడిచేవి. దానికి తగ్గట్టుగానే పంటలకు చీడ పీడల బెడద తక్కువగా ఉండేది. కాలగమనంలో... రుతువులు కూడా గతి తప్పడం ప్రారంభమైంది. రకరకాల కొత్త తెగుళ్ళ, చీడపీడలు పంటలకు ఆశించడం అధికమైంది. వీటి నివారణకు అనివార్యంగా రైతులు క్రిమి సంహారక మందులను పెద్దఎత్తున విచికారీ చేయడం మొదలుపెట్టారు. దీంతో పెట్టుబడి ఖర్చులు పెరగడంతోపాటు, దిగుబడుల్లో నాణ్యత లోపిస్తోంది. ఈ సమయంలో గోరు చుట్టుపై రోకటి పోటు అన్న చందంగా జిఎస్‌టి వారిని మరింత బాధిస్తోంది. గతంలో పురుగు మందులపై పన్ను నామమాత్రంగా ఉండేది. రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉండటంతో పరిస్థితిని బట్టి పన్ను విధించేవారు. దీంతో ధరలు తక్కువగానే ఉండేవి. కేంద్రప్రభుత్వం పురుగు మందులను కూడా జిఎస్‌టి పరిధిలోకి తీసుకెళ్లింది. పన్ను దశల వారీగా ప్రస్తుతం 18 శాతానికి చేరింది. ఫలితంగా ఏటా 10 శాతం ధరలు అదనంగా పెరుగుతూ ఉన్నాయి.

వ్యవసాయాన్ని మినహాయించాలని వేడుకోలు

ఏటా పెట్టుబడి ఖర్చులు పెరగడం, మరో వైపు ప్రకృతి వైపరీత్యాలు, ఇంకో వైపు దిగుబడులు సరిగా రాకపోవడం వంటి కారణాలతో కర్షకులు నష్టాల పాలవుతున్నారు. దీంతో ఎక్కువశాతం మంది సాగుకు దూరమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రత్యామ్నాయం లేకపోవటంతో కష్టమైనా, నష్టమైనా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి జిఎస్‌టి పరిధి నుంచి వ్యవసాయాధారిత ఉపకరణాలను పరుగు మందులను మినహాయించాలని రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిసారీ జిఎస్‌టి కౌన్సిల్ పన్నులు విధించే వస్తువులపై సమీక్ష చేస్తున్నా రైతుల వినతిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా తమ కష్టాలను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ పరికరాలు, పురుగుమందులను జిఎస్‌టి నుంచి మినహాయిస్తే ఉపయుక్తంగా ఉంటుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పంచాయతీల్లో టిబి టెస్టులు చేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మెడల్స్, సర్టిఫికెట్స్ అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

జిల్లాకు చెందిన 109 పంచాయతీలకు టిబి ముఖ్త్ కింద గాంధీ మెడల్, సర్టిఫికెట్లు అందించడం ద్వారా వారిపై మరింత బాధ్యత పెరిగిందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం స్థానిక ఆనం కళా కేంద్రంలో టిబి ఫోరం, సొసైటీ, టిబి ముక్త్ గ్రామ పంచాయతీ అవార్డు ప్రధాన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ టిబి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి సరైన చికిత్సలు అందించాలని తెలిపారు. పంచాయతీలలో టిబి ప్రిసంటివ్ టెస్టులను జనాభా ప్రాతిపదికన చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి లక్షకు మూడు వేల టెస్టులు తప్పక చేయించాలన్నారు. టిబి విముక్త్ కార్యక్రమాన్ని సమగ్రమైన విధానంలో చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీల పరిపాలనాపరమైన విధుల నిర్వహణలో సమాజ ఆరోగ్య సంరక్షణ అత్యంత ప్రాధాన్యత కూడుకున్నదని తెలిపారు. అందులో భాగంగానే నేడు పంచాయతీ కార్యదర్శుల బాధ్యత, విధి నిర్వహణలో వారి పాత్రపై ఇటువంటి వేదిక ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గోల్డెన్ గాంధీ అవార్డు కోసం తమ వంతుగా కార్యదర్శులు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని పేర్కొన్నారు. స్క్రీనింగ్, పరీక్షలు, నిర్ధారణ, చికిత్స ద్వారా 2025 నాటికి టిబి విముక్తి భారత్ దిశలో ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకుని వెళ్లాలని సూచించారు. టిబి వల్ల మన దేశంలో ప్రతి మూడు నిమిషాలకీ ఇద్దరు మరణిస్తున్నారని తెలిపారు. టిబి లక్షణాలు ఉన్న వారికి మెరుగైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ఎన్.వసుంధర, డిపిఒ ఎం.నాగలత, డిఇఎఒ ఎంఆర్‌పి ఎస్.సత్యకుమార్, డ్వామా పీడీ ఎ.నాగమహేశ్వరరావు పాల్గొన్నారు.

కార్తీక స్నానాలకు ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పుష్కర్ ఘాట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్

కార్తీకమాసంలో గోదావరి స్నానాలు ఆచరించే ఆరికి ఎటువంటి అసౌకర్యము లేకుండా రేవులను సిద్ధంగా ఉంచాలని కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని రేవులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భముగా రాజమహేంద్రవరం వాసులే కాక నగరం చుట్టుప్రక్కల గ్రామాల నుండి గోదావరి స్నానాలు చేయడానికి వస్తారని తెలిలిపారు. దుస్తులు మార్చుకునే గదులు అన్ని రేవుల్లో ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన చోట షవర్లు ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేసిన షవర్లు సక్రమంగా పని చేసేలా చూడాలన్నారు. రేవులను శుభ్రంగా వుండేలా చూడాలని, ఒడ్డున బురద లేకుండా ఇసుక వేయాలని సూచించారు. ఆయన వెంట ఎస్ఇ జి.పాండురంగారావు, సిటీ ప్లానరు కోటయ్య, డిప్యూటీ సిటీ ప్లానరు సత్యనారాయణ రాజు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ.వినూత్న పాల్గొన్నారు.

108 వాహనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం :

మండలానికి ప్రత్యేకంగా అత్యవసర వాహనం 108ను ఏర్పాటు చేయాలని సూర్యారావుపాలెం సర్పంచ్ మెండే లలిత కుమారి, ఉప సర్పంచ్ నందిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో స్పిన్నింగ్ పరిశ్రమలు, అట్ట ఫ్యాక్టరీలు పదుల సంఖ్యలో ఉన్నాయి. అత్యవసరమైతే తణుకు పరిసర ప్రాంతాలతో పాటు మండలానికి కూడా తణుకు నుండే అంబులెన్స్ సర్వీస్ అందించాల్సి ఉంటుందన్నారు.సూర్యారావుపాలెంలో పిడుగుపాటుకు దగ్ధమైన బాణాసంచా తయారీ కేంద్రం ఘటనలో బాధితులను మెరుగైన వైద్యం నిమిత్తం తరలించేందుకు సమయానికి 108 వాహనం రాకపోవడంతో ఉండ్రాజవరం ఎస్ఐ చౌరవతో పోలీస్ జీపులో తణుకు ఆసుపత్రికి తరలించవలసి వచ్చిందన్నారు.

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కడియం

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాజమహేంద్రవరం రూరల్ తాలూకా యూనిట్ కార్యావర్గాన్ని శనివారం ఎన్నుకునాన్రు. డాక్టర్ టి.శ్రీధర్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, డాక్టర్ నాగసాయి మౌర్య వైస్ ప్రెసిడెంట్‌గా, పి.మురళీ కృష్ణ ట్రెజరర్‌గా, వి.ఉమామహేశ్వరి జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. బొమ్మూరు రెవెన్యూ కాలనీలో ఉన్న జిల్లా ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిరిప్రసాద్ వర్మ, సి హెచ్ఎస్.విల్సన్ పాల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.రవికుమార్ అభినందనలు తెలిపారు.

ఓటు దరఖాస్తుకు 6 గడువు

ప్రజాశక్తి-చాగల్లు, తాళ్లపూడి

ఎంఎల్‌సి ఎన్నికలకు ఓటు నమోదుకు ఈ నెల 6 తేదీ గడువు అని తహశీల్దారు ఎం.మేరికమ్మ తెలిపారు. సాధారణ ఎన్నికల్లా కాక ఎంఎల్‌సి ఎన్నికలకు ఎప్పటికప్పుడు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. చాలామంది గతంలో ఓటేసాం కదా అనుకుని నమోదు చేసుకోవట్లేదని ఆ ఓటు ఆ ఎంఎల్‌సి ఎన్నికలతో రద్దయిపోతుందని తెలిపారు. మరలా కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. తాళ్లపూడి మండలంలో ఇంత వరకు ఆన్‌లైన్ ద్వారా 230 మంది ,ఆఫ్ లైన్ ద్వారా 254 దరఖాస్తు చేసుకున్నారని తహశీల్దారు రవీంద్రనాథ్ తెలిపారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే అర్హులు ఆరవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రఘుదేవపురం పంచాయతీ సిబ్బందికి కలెక్టర్ నోటీసులు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం పంచాయతీలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ ప్రశాంతి దృష్టి సారించారు. 2022-2024లో రఘుదేవపురం పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులకు లెక్కా పత్రం లేకుండా పోవడంతో ఇఒపిఆర్‌డి, ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు కలెక్టర్ ప్రశాంతి ఆరుగురికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో పంచాయతీ సర్పంచ్ ఇందుగమెల్లి చంద్రలీల, కార్యదర్శులు రాజశేఖర్, అప్పారావు, సాయి, పంచాయతీ బిల్లు కలెక్టర్ అర్జునుడు, లాల్ కుమార్ ఉన్నారు. మొత్తం రూ.కోటి 18 లక్షల 38 వేలకు లెక్క చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

కార్టూ'నిజం'



తూతూ మంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి - సీతానగరం

మండల సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఇ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశమున్నా నామమంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. పలు శాఖల అధికారులు సైతం గైర్హాజరయ్యారు. సమావేశం ప్రారంభమయ్యాక కూడా అధికారుల, ప్రజాప్రతినిధుల రాక కొనసాగింది. పలుశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సర్వసభ్య సమావేశం కావడంతో నూతన మండల అధికారులు మండల సమస్యలపై పూర్తిగా అవగాహన చేసుకోలేకపోయారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అంకం శ్రీనివాస్, ఎంపిడిఒ ఎం.భారతి, వైస్ ఎంపిపి సత్యం మదన్మోహన్, ఎంఇఒ స్వామి నాయక్, చల్లమళ్ల సుజీరాజు, ఎపిఒ నాగ శేషవేణి, ఎపిఎం మహమ్మద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బేస్‌మెంట్ స్థాయిలో ఇళ్ల నిర్మాణం నిలిపివేసిన లబ్ధిదారులంతా త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్ సూచించారు. శనివారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చివటం, వెలగదుర్రులో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్న మార్చి నెల చివరి లోగా లబ్ధిదారులంతా తమ ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అనేక విధాల సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం ద్వారా వివిధ బ్యాంకులు అందించే రుణ సదుపాయం అందుబాటులో ఉందన్నారు. ఎంపిడిఒ వివివి.రామారావు మాట్లాడుతూ ఇంటి నిర్మాణంలో అనేక సెంటిమెంట్లు, చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ, మొట్టమొదట నివసించడానికి ఇల్లు నిర్మాణం తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఎఇ బేజా ఏడుకొండలు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం తప్పనిసరిగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. అనంతరం తహశీల్దార్, హౌసింగ్ ఎఇలు కాలనీలో బేస్‌మెంట్ వరకూ నిర్మాణమైన ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివి.సత్యనారాయణ, ఈడుపుగంటి పాండురంగారావు, బూరుగుపల్లి శ్రీనివాస్, డిఇ ఎం.విక్టర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి జివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఉపాధ్యాయులు

సీతానగరం : పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.సతీష్ బాబు, వి.సింహాద్రి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని హెచ్ఎం ఎం.వీరభద్ర రావు తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కె.సతీష్ బాబు, అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి విభాగంలో సింహాద్రి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కానూరు విద్యార్థి

పెరవలి : తణుకు మండలం తేతలిలో స్టెప్పింగ్ స్టోన్ స్కూల్ ప్రాంగణంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో 0-17 విభాగంలో కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఆర్.ఆనంద్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్ఎం సిహెచ్.రామాంజనేయులు తెలిపారు.

సీనియర్ పాత్రికేయుడు లాజరస్ మృతి

తాళ్లపూడి : సీనియర్ జర్నలిస్టు ఎస్.లాజరస్(65) శనివారం మృతి చెందారు. కొంతకాలం క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన లాజరస్‌కు కాలు తొలగించడంతో మంచానికే పరిమితమయ్యారు. తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జొన్నకూటి ప్రమోద్ కుమార్, పాత్రికేయులు శ్రీనివాస్, గోపాలకృష్ణ ఆయన మృతికి సంతాపం తెలిపారు.

నిరుపయోగ భూముల నమోదు

సీతానగరం : వ్యవసాయోగ్యం కాని భూములు నమోదు చేసుకోవాలని శనివారం సీతానగరం తహశీల్దారు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో జిరాయితీ పట్టా భూములకు సంబంధించి వ్యవసాయ యోగ్యంగా లేకుండా ఇసుక తొలగించాల్సిన భూ యజమానులు రెవెన్యూ కార్యాలయంలో తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలో ఉన్న రైతులు గమనించుకుని వివరాలకు సంబంధిత విఆర్‌ఒలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

హతురాలి కుటుంబానికి పరామర్శ, సాయం

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం బుర్రిలంకలో ఇటీవల సామూహిక అత్యాచారం, హత్యకు గురైన మహిళ కుటుంబాన్ని శనివారం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకష్ణ, మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. వికలాంగులైన హతురాలి కుమార్తెకు వికలాంగ పింఛను, కుమారుడి ఉన్నత చదువులకు తోడ్పాటు, ఇంటిస్థలంతో పాటుగా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సాయం అందేలా తక్షణ ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. రూ.10 వేల తక్షణ సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ పాటంశెట్టి రామ్‌జీ, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మార్గాని సత్యనారాయణ తదితరులు న్నారు.

మాజీ మంత్రి వేణు, ఎంఎల్ఎ రాజా బాధిత కుటుంబానికి వైసిపి తరపున రూ.లక్షా 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, గిరజాల బాబు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి -గోకవరం

పెంటపల్లిలో అగ్నిప్రమాద బాధితుడు కొండ చిన్నకృష్ణను జనసేన పార్టీ జగ్గంపేట ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ శనివారం పరామర్శించి వారికి బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులు అందజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొండకృష్ణను వైసిపి మండల అధ్యక్షుడు పాటి రాంబాబు పరామర్శించి బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు అందజేశారు. పాటి అప్పలరాజు, నక్కా పాండురంగ, గండికోట రామకృష్ణ, కర్రి రత్నరాజు, తాడేపల్లి సుభాకర్, గుర్రం వెంకన్న, గుర్రం దుర్గాప్రసాద్, బి.పాండవులు, బి.సింహాచలం, డి.కాశి పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 262 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలోని ఎస్ఆర్‌కె, కెఎస్ఆర్ కళాశాల ఆవరణలో శనివారం వికాస ఆధ్వర్యాన మెగా జాబ్ మేళా నిర్వహించినట్టు ఆర్గనైజర్ పి.సమర్పణ తెలిపారు. ఈ మేళాకి 792 మంది హాజరు కాగా 262 మందికి నియామక పత్రాలు అందచేసినట్టు ఆయన తెలిపారు. మిగతా వారికి రెండో రౌండ్ ఇంటర్వ్యూ అనంతరం తగు నియామక పత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోరా వంశీ, కళాశాల చైర్మన్ కంఠమని వసుంధరాదేవి, సెక్రటరీ, కరెస్పాండెంట్ గన్నమనేని దొరయ్య, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ అజయకుమార్ పాల్గొన్నారు.

నిరక్షరాస్యులకు వాలంటీర్ల ద్వారా విద్య

ప్రజాశక్తి-చాగల్లు

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు పిపిటి ద్వారా 44 మంది వాలంటీర్లకు శిక్షణ ఇచ్చినట్టు ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాసరావు, ఎంఇఒ యు.గురునాథం పాల్గొన్నారు.

మానవ మృగాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-కడియం

బడికి వచ్చి వెళ్లేటప్పుడు, ఆటో ప్రయాణాల్లోనూ, ఇంటి పరిసరాలల్లో పరిచయమున్న వాళ్లు, పరిచయం లేనివారి పట్ల ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా మహిళా రక్షక్ టీం సభ్యులు తెలిపారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలికా రక్షణ అవగాహన సదస్సు పాఠశాల హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెంకట దుర్గ, సువర్ణ వేణి మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ అనునిత్యం మహిళలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పితాని కుటుంబానికి గోరంట్ల పరామర్శ

ప్రజాశక్తి-కడియం

వేమగిరికి చెందిన టిడిపి సీనియర్ నేత పితాని శివరామకృష్ణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి, తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ శనివారం పరామర్శించారు. ఎంఎల్ఎ వెంట మాజీ సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, చెల్లుబోయిన శ్రీనివాసు, వాసంశెట్టి నాగబాబు, జోగి చక్రవర్తి, యనమదల రాజు, దంగేటి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత లోక్ అదాలత్‌పై సమీక్ష

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

విద్యుత్ సరఫరా, తాగు నీటి సరఫరా, పారిశుధ్యం, వైద్య, తపాలా, టెలిఫోన్, బ్యాంకింగ్ వంటి సేవలకు సంబంధించిన సమస్యలను జిల్లా న్యాయస్థాన ఆవరణలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్‌లో పరిష్కరించుకోవచ్చని చైర్మన్ ఎ.గాయత్రీదేవి తెలిపారు. ఈ తరహా వివాదాలలో కోర్టు ఫీజు లేకుండా రాజీ మార్గం ద్వారా సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్‌బాబు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామన్నారు. ఈ లోక్ అదాలత్‌లో, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరిస్తామన్నారు. కావున కక్షిదారులందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

ఆకట్టుకున్న ఆర్ట్స్, ఫుడ్ గ్యాలరీ ఏర్పాటు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేలివెన్ను అన్నపూర్ణా విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ఆర్ట్స్, ఫుడ్ గ్యాలరీ విద్యార్థులను, ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో ఆకట్టుకుంది. ఆర్ట్స్ గ్యాలరీలో ఎల్‌కెజి నుండి ఇంటర్ విద్యార్థులు వివిధ రకాల ఆర్ట్స్, పెయింటింగ్స్, పరిశోధనలు, వివిధ రకాల నిర్మాణాలసామాగ్రి తయారు చేశారు. పలు రకాల ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ నందిగం వెంకట సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం ఒక్క చదువే కాక పలు రంగాల పట్ల ఆసక్తిని కల్పించాలన్నారు. విద్యా సంస్థల డైరక్టర్ నందిగం భాస్కర రామయ్య పాల్గొన్నారు.

పలు రోడ్లకు మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గోకవరం, సీతానగరం, నల్లజర్ల

ప్రయాణికుల భద్రత దృష్ట్యా గుంతల రహిత రోడ్ల కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం సూదికొండ వద్ద గుంతల పూడ్చే కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. జగ్గంపేట నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వేసే కార్యక్రమం చేపట్టామన్నారు.

సీతానగరం మండలం రాపాక రోడ్డు మరమ్మతు పనులను ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. రాజానగరం నియోజకవర్గంలో రహదారి నిర్మాణాలు పూర్తి స్థాయిలో చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటలక్ష్మి, చలం, కారిచర్ల విజయశంకర్, మట్ట వెంకటేశ్వరరావు, వలవల రాజా, మద్దాల ఏసుపాదం పాల్గొన్నారు.

నల్లజర్ల గోపాలపురం నియోజకవర్గానికి మిషన్ పాట్ హోల్ ఫ్రీ (గుంతలు పడిన రోడ్లను అత్యవసరంగా పూడ్చేందుకు)లో భాగంగా రూ.4.30 కోట్లు మంజూరైనట్టు ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. శనివారం దూబచర్ల నుండి జి.కొత్తపల్లి వెళ్లే రహదారిలో పనులను ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూబచర్ల సర్పంచ్ తాడిగడప బాలయ్య, టిడిపి మండల అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, కూచిపూడి ఉదయభాస్కరరావు, ఈడే శ్రీనివాసరావు, పావులూరి శ్రీనివాసరావు, బలుసు దామోదర్ రావు, బోడిగడ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడ గ్రామపంచాయతీ పరిధిలోని మాయపట్నంలో ఒక తాటాకు ఇల్లు దగ్ధం అయింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గ్రామానికి చెందిన బడే కృష్ణకు చెందిన ఇంటి నుండి ఒక్కసారిగా మంటలు వచ్చాయని తెలిపారు. రాత్రి సమయం కావడంతో ఇంటిలో వస్తువులను కూడా బయటకు తెచ్చుకునే పరిస్థితి లేకపోవడంతో తన కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయిందని బాధితుడు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, సుర్య మల్లి స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు. ప్రభుత్వం నుంచి సాయాన్ని రప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జనసేన నాయకులు సాన నాగు, మెరుగు రవి పాల్గొన్నారు.

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన ప్రకారం రాజమహేంద్రవరం నుంచి ఏర్రవరం వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీని కృష్ణవేణి సెంటర్ వద్ద ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ గాయాలపాలయ్యాడు. హైవే పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని గాయాలపాలైన డ్రైవర్‌ను స్థానిక సిహెచ్‌సికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆటో ఎదుట భాగం నుజ్జు నుజ్జయింది.

అత్యాచారం ఘటనపై కేసు

ప్రజాశక్తి - రాజోలు

బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి పొన్నమండ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొన్నమండ గ్రామానికి చెందిన బాలిక(17) తల్లిదండ్రులు మరణించడంతో నాన్నమ్మ సంరక్షణలో ఉంటోంది. వృద్ధురాలికి అనారోగ్యంగా ఉండటంతో కొద్దిరోజుల క్రితం కుమార్తె ఇంటికి వెళ్లింది. బాలిక ఒంటరిగా ఉండటం గమనించిన అదే గ్రామానికి చెందిన ములపర్తి వినయ్ శుక్రవారం అర్ధరాత్రి బాలిక ఇంటికి వెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు.బాలిక బయటకు వచ్చి కేకలు వేయడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

యానాం నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ముమ్మిడివరం ఎక్సైజ్ సిఐ ఎల్.చిరంజీవి తెలిపారు. వివరాల మేరకు జగ్గం పేటకు చెందిన గాడి చక్రి భగవాన్ యానాం నుంచి మద్యం సీసాలు తరలిస్తుండగా శనివారం అన్నంపల్లి వద్ద ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చక్రి భగవాన్ అనే వ్యక్తిని మద్యం తరలిస్తుండగా అన్నంపల్లి వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతడి నుండి తొమ్మిది మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాస్క్ ఫోర్స్ సిబ్బంది బెల్ట్ షాపుల పై దాడులు చేయగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితుల పైనా కేసు నమోదు చేసి, నిందితులిద్దరిని కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

కారు ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాజానగరం

తూర్పుగోనగూడెం సమీపంలో కారు ఢీ కొనడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. సీతారాంపురం గ్రామానికి చెందిన తామల్ల నారాయణ (70) రామస్వామిపేటలో కుమార్తె ఇంటికి మోటారు సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా తూర్పుగోనగూడెం శివాలయం సమీపంలో జాతీయ రహదారి దాటు తుండగా జగ్గంపేట నుండి వస్తున్న కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై రాజానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగదారులపై విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు పెనుభారం

ప్రజాశక్తి - మలికిపురం

విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై పెను భారం పడిందని పిసిసి సభ్యులు రుద్రరాజు గోపాల కృష్ణరాజు అన్నారు. లక్కవరం లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ 2022-2023 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి రూ.6,072 ట్రూ ఆప్ కింద వినియోగదారుల నుండి వసూలు చేయాలని డిస్కమ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారు చేయటంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ట్రూ ఆఫ్ ప్రతిపాదనలను 90 రోజుల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించి కమిషన్ అనుమతి లేకుండా నెలనెలా యూనిట్‌కి రూ.40 పైసలు వరకు వసూలు చేసుకునే వెసులుబాటు ఉన్నా అసలే విద్యుత్ చార్జీలు భారంగా ఉన్న మరల సర్దుబాటు పేరుతో మరింత భారం వినియోగదారులపై మోపకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఆ మొత్తం భారాన్ని భరించి వినియోగదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

108లో గర్భిణి ప్రసవం

ప్రజాశక్తి -మామిడికుదురు

పురిటి నొప్పులు రావడంతో గర్భిణిని ఆసుపత్రికి 108లో తరలిస్తుండగా మార్గ మధ్యలో ఆమె ప్రసవించింది. వివరాలు ఇవి. గోగన్నమఠం నుండి శనివారం తెల్లవారుజామున వి.చందనకి రెండవ కాన్పు పురుటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో ఆమెను ఆసుపత్రికి తరలించడానికి ఆమె బంధువులు108కి ఫోన్ చేశారు. అక్కడకు చేరుకున్న అంబులెన్సులో గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికమయ్యాయి. దీంతో 108 సిబ్బంది చాకచక్యంగా డెలివరీ చేశారు. అనంతరం ఆసుపత్రి కి తరలించారు. తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు.

హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 హాకీ పోటీలకు గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నూకల రేవతి దివ్యభాను ఎంపికైంది. ఈనెల 3, 4, 5 తేదీల్లో నెల్లూరులో జరిగే పోటీల్లో విద్యార్థినిపాల్గొననుంది. దివ్యభానును ఆ పాఠశాలలో శనివారం సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, ఎస్ఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ, హెచ్ఎం, ఎల్.రాణి తదితరులు అభినందించారు.

ఆశలపై నీళ్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తెదేపా కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఆచరణలో తలకిందులవటంతో ఆశలపై నీళ్లు చల్లారనే అభిప్రాయం ప్రజలలో పాటు ఆ పార్టీ శ్రేణుల్లోనూ వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఉచిత ఇసుక, మద్యం ధరల నియంత్రణపై బిన్నమైన పరిస్థితులు నెలకొన్న విషయం విధితమే. ఇప్పటికే బెల్ట్ షాపులు ఇబ్బడి ముబ్బడిగా వెలిశాయి. ఎక్సైజ్ శాఖ కొరడా ఝులిపిస్తున్నా ఫలితం లేకపోయింది. అదే విధంగా విద్యార్థులకు ఆసరాగా నిలిచే తల్లికి వందనం ఊసే లేదు. మరోవైపు పరీక్షల సమయం దగ్గర పడటంతో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులు ఫీజు రియింబర్స్ మెంట్ కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా దీపావళి రోజు ఆర్భాటంగా ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం కూడా మేడిపండు చందంగా మారింది. ఎన్నికల ముందు ప్రతి ఇంటికీ 3 సిలిండర్లు ఉచితం అని ప్రకటించిన విషయం విధితమే. తాజాగా రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకోవటం, తొలుత నగదు చెల్లించాలని ఆపై సబ్సిడీ నగదు ఖాతాల్లో జమ చేస్తామనిచెప్పటంతో వినియోగదారులు ఖంగు తిన్నారు. పాలకులు ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

దిగుబడి కొండంత, లక్ష్యం గోరంత

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ పాలనా యంత్రాంగం చిత్తశుద్ధి లోపం రైతులను నట్టేట ముంచుతోంది. ఈ ఏడాది సక్రమంగా కొనుగోలు జరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5.5 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఇప్పటి వరకూ 30 శాతం కోతలు పూర్తయినా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు నామమాత్రంగానే ధాన్యం చేరినట్టు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాల ప్రకారం అత్యధిక ధాన్యం దళారులు కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా కాగా ప్రభుత్వ కొనుగోలు లక్ష్యం 8 లక్షల మెట్రిక్ టన్నులకు మించలేదు. గత ఏడాదిగా బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విధితమే. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించడంలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల్లో తేమ శాతం నిబంధనలు ప్రధాన అడ్డంకిగా మారినట్లు రైతులు వాపోతున్నారు. అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురవటం, వాతావరణ ప్రతికూల పరిస్థితులు రైతులను వెంటాడుతున్నాయి. అదే విధంగా అత్యధికంగా సాగు చేస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వ సహకారం మేడి పండు చందంగా మారుతోంది. గుర్తింపు కార్డులు లేక దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

కూరగాయలు, నిత్యావసరాలు పైపైకి

ఓవైపుకూరగాయల ధరలు... మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు కొండలు దాటుతూ చుక్కలు చూపిస్తున్నాయి. కిలో ఉల్లిపాయలు రూ.70కి చేరిన విషయం విధితమే. ప్రభుత్వం రైతు బజార్లలో రూ.50లు చొప్పున నాణ్యతలేని ఉల్లిపాయలు విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో కొనుగోలు దారులు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు.అల్లం కేజీ రూ.150కి చేరింది. వెల్లుల్లి పాయలు కేజీ 360కి చేరాయి. కూరగాయలు కేజీ కొనుగోలు చేయాలంటే ఏరకమైనా రూ.50పై మాటే. మరో వైపు బియ్యం ధరలు ఇప్పటికే పెరిగి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. బియ్యం ధరల పెంపునకు కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న జీఎస్టీ కారణమని వ్యాపారు లు చెబుతున్నారు. ఆదాయానికిమించి నిత్యావసర ఖర్చులు పెరగడం ఆందోళనకు గురి చేస్తోంది.

చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు వారాలుగా చలి తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బెడ్ లెస్టులు మొదలుకొని వివిధ రకాల పరికరాలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడంలేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన చట్టంతో కౌలు రైతులకు మేలు

పాల్గొన్న ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కలెక్టర్, ఎంఎల్‌సి ఐవి

- వ్యవసాయం, మార్కెటింగ్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్
- సాగుదారుల హక్కుల చట్టంపై సమావేశం
- పాల్గొన్న కలెక్టర్, ఎంఎల్‌సి ఐవి తదితరులు

ప్రజాశక్తి - అమలాపురం

భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భరోసా కల్పిస్తూ కౌలు రైతులకు మేలు జరిగేలా నూతన కౌలు చట్టాన్ని తీసుకువస్తామని వ్యవసాయం, శెరీకల్చర్, కోపరేషన్ మార్కెటింగ్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం అమలాపురం కలెక్టరేట్లో కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన భూ యజమానులు, కౌలుదారులతో నూతనంగా తీసుకురానున్న ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం-2024 పై సూచనలు సలహాలు తీసుకోవడానికి ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 80 శాతం భూములలో కౌలు రైతుల వ్యవసాయం చేస్తున్నారని కానీ వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు క్షేత్రస్థాయిలో ఒడిదుడుకులు ఎదురవుతున్నాయని వర్షాలు పడక, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంట నష్టం జరిగితే ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన ఇన్సూరెన్సు, ఇన్పుట్ సబ్సిడీలు అందడం లేదన్నారు. భూ యజమానులకు సిసిఆర్‌సి కార్డులు మీద అపోహలు ఉన్నాయన్నార్లు. దీని వలన కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేసే విషయంలో సహకరించని కారణంగా బ్యాంకుల్లో కౌలు రైతులకు పంట రుణాలు లభించడం లేదన్నారు. ఒకవేళ సిసిఆర్సి కార్డులు లభించిన భూ యజమానులు ముందుగానే సంబంధిత భూముల మీద రుణాలు పొంది ఉన్న కారణంగా కౌలుదారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపడం కోసం అటు భూ యజమానులకు భరోసా కల్పిస్తూ ఇటు కౌలుదారులకు పంట రుణాలు అందేలా నూతన సాగుదారుల హక్కుల చట్టం -2024 ను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఇప్పటికే నూతన చట్టం ముసాయిదా రూపొందించబడిందని సంబంధిత ముసాయిదాను క్షేత్రస్థాయిలో పర్యటించి భూ యజమానులు కౌలుదారులతో సమావేశాలు నిర్వహించి సూచనలు సలహాలు తీసుకోవాలని సిఎం ఆదేశించారన్నారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీ రావు మాట్లాడుతూ.. భూయజమానులు కౌలు దారులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ నూతన సాగుదారుల హక్కు చట్టాన్ని రూపొందించడానికి సూచనలు సలహాలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు వచ్చారని తమ అభిప్రాయాలు వ్యక్తం చేయాలని రైతులను కోరారు. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు సిఫారసు చేస్తే తమ భూమి మీద హక్కు కోల్పోతామని భూ యజమానులకు అపోహ ఉందని ఆ అపోహ తొలగించేలా క్షేత్రస్థాయిలో కరపత్రాలు ముద్రించి ప్రచారం చేయాలన్నారు. సిసిఆర్సి కార్డులు జారీ చేసేటప్పుడు గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. దేవాదాయ భూములకు కౌలు ఇచ్చేటప్పుడు వేలంపాట పద్ధతి కాకుండా లాటరీ పద్ధతిలో లేదా ఏదైనా వేరే పద్ధతిలో భూములను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతు సంఘాల నాయకులు, భూ యజమానులు, కౌలు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్ని సూచనలు సలహాలను పరిశీలించి నూతన సాగుదారుల హక్కుల చట్టంలో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల వ్యవసాయ అధికారులు బోసు బాబు, ఎన్.విజయ కుమార్ , అధికారులు,కౌలు రైతు సంఘాల నాయకులు, భూ యజ మానులు, కౌలుదారులు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల రెవెన్యూ గ్రామసభలు

దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆలమూరు తహశీల్దార్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల శనివారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఆలమూరు: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు అన్నారు. మండలంలోని చొప్పెల్ల పంచాయతీ వద్ద తహశీల్దార్ ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ శనివారం నిర్వహించారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి జాంపోలు నాగేశ్వరరావు, కూటమి నాయకులు మెర్ల గోపాల స్వామి, ఆకుల రామకష్ణ, బల్ల హరికృష్ణ, నాగిరెడ్డి వెంకటరత్నం, ఆర్ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి ఎం.విజయారెడ్డి, గ్రామ వీఆర్వోలు, సర్వేయర్లు, పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోందని రైతులు వాటిని వినియోగించుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. శనివారం మండలంలోని కేదార్లంక, కపిలేశ్వరపురం, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామ సర్పంచ్‌లు వీధి వెంకటరెడ్డి, సాకా శ్రీనివాస్, అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామ సభలో తహశీల్దార్ చిన్నారావు పాల్గొని మాట్లాడారు. భూ సర్వేలో జరిగిన లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు సాకా శ్రీనివాస్, వీధి వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యులు యర్రంశెట్టి నాగేశ్వరరావు, నామాల శ్రీనివాస్, ఆర్ఐ అజ్జమ్మ, విఆర్ఒలు వెన్నేటి రామకష్ణ, సాకా సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

కేదార్లంక లో మాట్లాడుతున్న తహశీల్దార్ పి.చిన్నారావు

టిడిపి కార్యకర్తకు ఎంఎల్ఎ దాట్ల పరామర్శ

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అనారోగ్యం తో బాధపడుతున్న టిడిపి సీనియర్ కార్యకర్తను ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం పరామర్శించారు. మండలంలోని సి.హెచ్.గున్నే పల్లి నల్లా వారి పేటకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సబ్బతి ధర్మారావు(94) అనారోగ్యం తో బాధపడుతున్నాడు. ధర్మారావు ను ఎంఎల్ఎ సుబ్బరాజు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, సబ్బతి ఫణేశ్వరారవు, యాళ్ల ఉదయ్, సఖిలే వెంకటేశ్వర రావు మెండి కమల తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణాధికారికి వీడ్కోలు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ఉద్యాన పరిశోధనా స్థానంలో వ్యవసాయ విస్తరణాధికారిగా విధులు నిర్వహించిన పిఎమ్. కొండయ్య బాపట్ల జీడిమామిడి పరిశోధనా సంస్థకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం పరిశోధనా స్థానం అధిపతి ఎన్‌బి వి.చలపతిరావు, శాస్త్రవేత్తలు మరియు సిబ్బంది కొండయ్యకు శాలువా కప్పి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.

అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్

ప్రజాశక్తి-గోపాలపురం

నిజాయితీ అనే సంస్కృతి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరామ్ అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్లో ఎల్ఐసి సెంట్రల్ కార్యాలయం ఆదేశాల మేరకు అవినీతి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శ్రీరామ్, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాయితీ ద్వారానే దేశ పురోగతి ఉంటుందని అన్నారు. దేశాభివృద్ధికి అవినీతి అవరోధం అన్నారు. అవినీతి వల్ల మన దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి ఫలాలు చివరికి చేరడం లేదన్నారు. ప్రభుత్వం, పౌరులు, ప్రైవేట్ రంగం అందరూ అవినీతి నిర్మూలన కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ అవినీతి వ్యతిరేక పోరాటాన్ని మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి కొవ్వూరు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విష్ణువర్ధన్, డెవలప్మెంట్ ఆఫీసర్ జి.రమేష్, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, జ్యేష్ట శ్రీధర్, అన్నవరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I **DEEPATI ANURADHA** (New Name) W/o Deepati Sudhir Kumar, Resident of Door No. 4-338, Turpupalem Village, Malkipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist. AP. I Hence by declare that my Name has been changed From **ANU RADHA PITTA** (Old Name) to **DEEPATI ANURADHA** (New Name) Hence all my documents and correspondence will continue With My New Name of **DEEPATI ANURADHA.**

సర్టిఫికెట్ పడిపోయినవి

ముమ్మిడివరం మండలం, పల్లిపాలెంకు చెందిన వంగలపూడి ఆకాష్ S/o. శ్రీనివాసరావు కు చెందిన ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ పడిపోయినది. మార్చ్ 2019లో బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆంధ్రప్రదేశ్ వారు జారీ చేసిన **సర్టిఫికెట్ రిజిస్టర్ నెంబర్ 1903255407, సీరియల్ నెంబర్ 809909** సర్టిఫికెట్ 20-10-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తము పల్లిపాలెం నుండి ముమ్మిడివరంకు వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. సర్టిఫికెట్ దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

వంగలపూడి ఆకాష్
S/o. శ్రీనివాసరావు, డోర్ నెంబర్ 3-190, పల్లిపాలెం, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ 9676407615

సర్టిఫికెట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, అల్లవరం గ్రామానికి చెందిన పెచ్చెటి శ్రీ దుర్గ చంద్రిక, D/o. భాస్కరరావు కు చెందిన పదవ తరగతి మార్కుల లిస్ట్ పడిపోయినది. **మార్కుల లిస్టు రోల్ నెంబర్: 0292447.** నా ఒరిజినల్ మార్కుల లిస్ట్‌ను తీసుకుని ఇంటి వద్ద నుండి కొమరగిరిపట్నంలోని జిరాక్స్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

పెచ్చెటి శ్రీదుర్గ చంద్రిక
D/o. భాస్కరరావు, డోర్ నెం. 4-100
మలయ్యగారిపాలెం, కొమరగిరిపట్నం

పత్రికా సమాచారం

కాకినాడ జిల్లాలో గల St. Ann's ఎయిడెడ్ Girls ప్రైమరీ పాఠశాల, జగన్నాధపురం, కాకినాడ నందు గల 07(క్రిస్టియన్ మైనారిటీ) ఉపాధ్యాయుల పోస్టుల కు భర్తీ కొరకు Online ద్వారా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా, సదరు Online ద్వారా Submit చేసిన ధరఖాస్తులు, విద్యార్హతలు సర్టిఫికెట్లు, TET అర్హత గల సర్టిఫికెట్లు మరియు క్రిస్టియన్ మైనారిటీ (MROచే జారీచేయబడిన) సర్టిఫికెట్లను, 02 పాస్ పోర్టు సైజు ఫోటోలను ధరఖాస్తునకు జతపరచి మేనేజరు St. Ann's ఎయిడెడ్ Girls ప్రైమరీ పాఠశాల, జగన్నాధపురం, కాకినాడ వారికి వ్యక్తిగతంగా కానీ రిజిస్టరు పోస్టు ద్వారా కానీ ది. 09- 11-2024వ తేదీ లోగా సమర్పించవలసినదిగా మరియు సదరు అభ్యర్థుల యొక్క సర్టిఫికెట్లను తనిఖీ చేసి అర్హత గల అభ్యర్థులకు మాత్రమే Written Test నిర్వహించి,ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులలో ఎంపిక చేయబడిన అభ్యర్థులకు Interview నిర్వహించబడునని తెలియజేయడమైనది.

సంబందిత అర్హత గల అభ్యర్థుల యొక్క Written Test మరియు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు Interview నిర్వహించు తేదీలను తరువాత పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయబడునని మేనేజరు St.Ann's ఎయిడెడ్ Girls ప్రైమరీ పాఠశాల, జగన్నాధపురం, కాకినాడ వారు తెలియజేసియున్నారు.

మేనేజరు
ST. ANN'S ఎయిడెడ్ GIRLS ప్రైమరీ పాఠశాల, జగన్నాధపురం, కాకినాడ

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 131/2023

Between:
Palivela Kappala Aadhi Lakshmi Devi ***...Petitioner***
AND
R-1: Shaik Shavali Bhasha, S/o. Shaik Nazeer, aged about 27 years, Driver of Auto AP 05 TD 0326, R/o. D.No. 16-91, Netaji Nagar, Yerrakonda, Dowlaiswaram, East Godavari District.
R-2: Juthuga Sathibabu, S/o. Laxmanarao, Hindu, aged about 35 years, Owner of Auto AP 05 TD 0326, R/o. D.No. 1-68, Atchuthapuram, Rajamahendravaram.
...1, 2, Respondents

పై నెంబరు పిటిషన్‌లో 1, 2 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎస్.జి.శంకర్**
02-11-24 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P No. 7/2023

Between
పట్నాల ఎన్.వి. ఈశ్వరరావు **... పిటీషనర్**
మరియు
వాకాడ సత్యనారాయణ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
R1 వాకాడ సత్యనారాయణ
S/o. అప్పారావు C/o లేటు నందగిరి సంజీవరావు గారి ఇల్లు 42 సం॥లు హిందూ, నిల్ R/o డోర్‌నెం. 19-8-1, మైత్రీ డిజైనర్స్ వీధి, రత్నంపేట, రామచంద్రపురం టౌన్ మరియు మండలం R.C.P.J.C.J.C

పై నెంబరు పిటిషన్ నందు R1 రెస్పాండెంట్ హాజరు నిమిత్తం **ది.08-11-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
కముజు సూర్యనారాయణ
రామచంద్రపురం డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా 02-11-2024 వాది తరుపు అడ్వకేటు సెల్: 98493 79828

మహారాజశ్రీ 4వ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కాకినాడ
O S. No 103/ 2023

Between
బోకం మణి **... Plaintiff**
మరియు
1. తెలుగు చంద్రరావు
2. తెలుగు అంజిబాబు ... Defendents
To,
D2 తెలుగు అంజిబాబు, S/o. అచ్చన్న, డోర్‌నెం. 3-8-47/1, సిగల వారివీధి, రేచర్లపేట, కాకినాడ.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 15-11-2024** వ తేదీనకు వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ రోజు **ఉదయం గం.10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయి మీ అభ్యంతరములు తెలియజేయవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
డేనియల్ దినకర్ జేసన్, అడ్వకేట్, 6-3-70, దంటువారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ
కాకినాడ 02-11-2024 సెల్: 98486 11143

'జిఎంసి'లో క్రికెట్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రికెట్ సెలక్షన్ ట్రెయిల్స్ అండర్-14 బాలురు, అండర్ -17 బాలబాలికలను ఎస్‌జిఎఫ్ సెక్రటరీ విజయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జట్లను ఎంపిక చేసినట్లు క్రికెట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రవి తెలియజేశారు. శనివారం డిఇఒ సలీం భాషా క్రికెట్ సెలక్షన్స్ పరిశీలించి క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో డిఎస్‌డిఒ పి .సురేష్ కుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు చొల్లంగి ప్రసాద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సెక్రటరీ బివివిఎస్ఎన్. మూర్తి, ట్రెజరర్ గణపతి రామారావు, హెచ్ఎం అసోసియేషన్ సెక్రెటరీ విత్తనాల శ్రీనివాస్, అమలాపురం జోన్ అధ్యక్షులు వై. ఎస్ .వి.రమణారావు సెలక్టర్స్ ఆర్ .నాగ కుమార్ తదితరులు వ్యవహరించారు.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ
MVOP No. 12/2019

Between:
Shaik. Men. S.V.V.Ramana & Other ***...Petitioners***
AND
Jatla Shiva Sankar & Others ***...Respondents***
R-1: జట్ల శివశంకర్ తండ్రి: వీరబాబు, వయస్సు 22 సం॥, కాపు, ముత్తా నగర్, కాకినాడ, కాకనాడ జిల్లా. (ట్రక్ ఆటో డ్రైవర్, బెరింగ్ నెం. AP.5.TC.2989

పై నంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు సమన్లు అమలు నిమిత్తం ది. **13-11-2024** తేదీన వాయిదా అయి ఉన్నది. ఆ రోజు ఉదయం **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించ బడునని తెలియపరచడమైనది.
(By Court Order)
K.V.BHADRA RAO
K.SRIVANI
K.S.CHANDRA RAO
Advocates, kakinada
Cell.9440177063

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 2001/2023 in CMASR No. 10625/2023

Between:
1. Gubbala Naga Mani
2. Gubbala Kalyani

...Petitioners/ Appellants
AND
Yelagana Sailaja Niveditha and Others ***...Respondents***
R-2: Devarakonda Venkata Satyanarayana Murthy, S/o. Narasimha Murthy, presently R/o. H.No. 45-6-18, Jagannadhapuram, Kakinada, Owner of House bearing D.No. 18-200/A, Agraharam, Dowlaiswaram, Rajamahendravaram Rural.
...2nd Respondent

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 19-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **యు.వి.అప్పారావు**
02-11-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
Creditor I.P.No.34/2024

Between:
Gudimetla Satyanarayana Reddy, S/o. Surreddy, Aged 59 years, Cultivation and Business, Door No. 6-100/1, Main Road, Resident of Ramavaram village, Anaparthi Mandal, Anaparthi
...PETITIONER
AND
01. Palikala Manohara Srikanth, S/o Suribabu, Aged 37 years, Business, Door No. 40-14-4, Saikrishna 3rd Street, Mangalavarapupeta, Resident of Rajamahendravaram city, Rajamahendravaram Urban Mandal, Rajamahendravaram.
02. Dasari Veera Venkata Ramana, S/o Satyanarayana, Aged 56 years, Cultivation, Door No: 40-14-7/1, Mangalavarapupeta, Resident of Rajamahendravaram city, Rajamahendravaram Urban Mandal, Rajamahendravaram.
03. Palikala Uma Maheswari, W/o Suribabu, Aged 59 years, Housewife, Door No. 40-14-4, Saikrishna 3rd Street, Mangalavarapupeta, Resident of Rajamahendravaram city, Rajamahendravaram Urban Mandal, Rajamahendravaram.
04. Neelapu Bhargavi, W/o D/o Suribabu, W/o N.J. Rao, Aged 39 years, Housewife, Door No. 4-41-3, Kagitala vari street, Peda Waltair, resident of Visakhapatnam city, Visakhapatnam Urban Mandal, Visakhapatnam
...1, 2, 3, 4 RESPONDENTS

పై దావా గ్రంథమునకు సంబంధించి 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయమని మరియు 1వ రెస్పాండెంటు అతని కుటుంబ సభ్యులతో కలసి 2వ రెస్పాండెంటు పేరున వ్రాసి ఇచ్చిన క్రయ దస్తావేజు నెం. **17730/2024** తేది. **11-06-2024** రాజమహేంద్రవరం సబ్ రిజిష్ట్రరు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు రద్దు చేయమని పిటీషనర్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా పై దావా గ్రంథమునకు సంబంధించి ఎటువంటి అభ్యంతరములు కాని, ఆక్షేపణలు కాని ఉన్న ఎడల **ది.05-11-2024 తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
టి.వి.నారాయణరెడ్డి
కె.శ్రీధర్‌రెడ్డి
రాజమండ్రి అడ్వకేట్స్
30-10-2024 రాజమండ్రి